44)కురంజి

ప॥ లెండో లెండో మాటలించరో। కొండలరాయనె పేర్కొన్నదిదె జాలి॥

చ॥ మితిమీరె జీకట్లు మేటి తలవరు లాల। జతనము జతనము జాలో జాలి।
యితవరులాల వాయించే వాద్యాలకంటె-। నతిఘోషముల తోడ ననరో జాలి॥

చ॥ గాములు వారెడి పొద్దు కావాలి కాండ్లాల। జాము జాము దిరుగరో జాలో జాలి।
దీమసపు పరితార దివ పంజాలు చేబట్టి। యేమరక మీలోమీరు యియ్యరో జాలి॥

చ॥ కారు కమ్మె నడురేయి గడచె గట్టిక వార। సారె సారె బలుకరో జాలో జాలి।
యీరీతి శ్రీవేంకటేశుడిట్టె మేలుకొన్నాడు। గారవాననిక మానగదరో జాలి॥